



# ఆదివాసుల గొప్ప మనసు

## భూ దాతలు ఆదర్శం.. పాఠశాలకు భూమి విరాళం

**శెనార్తి మీడియా, ఆదిలాబాద్:**

ఆదివాసీ బిడ్డలు పాఠశాలకు తమ భూమిని విరాళం అందించి..తమ గొప్ప మనసు చాటుకొని ఆదర్శంగా నిలిచారు. ఆదిలాబాద్ మండలంలోని న్యూ చించుఘాట్ గ్రామంలో గల దిశ మోడల్ స్కూల్ కు గ్రామానికి చెందిన ఉయిక భీంరావ్,ఉయిక మహేశ్ కుటుంబం 2.10 ఎకరాల భూమిని విరాళంగా అందించి తమ గొప్పమనసు చాటుకున్నారు.శుక్రవారం పాఠశాల ఆవరణలో భూమిని చించుఘాట్ రాయిసెంట్ ఆధ్వర్యంలో గిరిజన స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం ప్రేమ్ దాస్ కు అప్పగించారు.ఈ సందర్భంగా భూదాతలను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో రాయిసెంటర్ సార్మేడి ఆత్రం పరుశురాం,కుమ్ర శ్యాంరావ్,.మాజీ ఎంపీటీసీ జంగుబాపు,గ్రామపటేల్ రాజు పటేల్,మడావి శ్యాంరావ్,మర్సుకోల కేశవ్ పాల్గొన్నారు.

# దుర్గమ్మకు బోనాలు

## సమర్పించిన మహిళలు

**శెనార్తి మీడియా, తలమడుగు:** మండల కేంద్రంలో కొలువుదీరిన దుర్గమ్మకు గ్రామంలోని మహిళలందరూ శుక్రవారం బోనాలను సమర్పించారు.. మండల కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి గ్రామంలోని మహిళలందరూ బోనం కుండలని ఎత్తుకొని గ్రామంలోని పురవీధుల గుండా శోభాయాత్ర నిర్వహిస్తూ బస్టాండ్ సమీపంలో కొలువుదీరిన దుర్గాదేవికి బోనాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు... గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది...





# వయోవృద్ధులకు అండగా ఉంటా

## ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి

**శెనార్తి మీడియా, ఆదిలాబాద్:** వయోవృద్ధుల సమస్యల పరిష్కారాని కి తన వంతుగా శాయ శక్తులా కృషి చేస్తానని వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని తెలంగాణ వయోవృద్ధుల సమాఖ్య కార్యాలయంలో జరిగిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. కంది శ్రీనివాస రెడ్డి కి సీనియర్ సిటిజెన్స్ ఘన స్వాగతం పలికి శాలువా లతో సత్కరించారు.వివిధ విభాగాలలో పని చేసి రిటైర్మెంట్ తీసకున్న సీనియర్ సిటిజెన్స్ ప్రశాంతంగా తమ రిటైర్మెంట్ జీవితాన్ని గడపాలని కంది శ్రీనివాస రెడ్డి ఆకాంక్షించారు. తమకున్న అపార అనుభవంతో శేష జీవితాన్ని సమాజ చైతన్యం కోసం , సామాజిక కార్యక్రమాల కోసం వినియోగించాలని అభిలషించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గిమ్మ సంతోష్ , లోక ప్రవీణ్ రెడ్డి , అల్చెట్టి నాగన్న, వయోవృద్ధుల సమాఖ్య నాయకులు దేవిదాస్ దేశ్ పాండె,రామ్ కులకర్ణి, సత్యనారాయణ, గంగాధర్ పాల్గొన్నారు.



# ఆయుష్మాన్ కార్డుల పంపిణీ

**శెనార్తి మీడియా ఆదిలాబాద్:** కలెక్టరేట్ సమావేశ మందిరం లో శుక్రవారం అనాథ పిల్లలు, కోవిడ్ పిఎం కేర్ ఫర్ చిల్డ్రన్ లతో కలెక్టర్ రాజర్షి షా సమావేశమయ్యారు. విద్యా, ఆరోగ్యం , వారి సమస్యలు తదితర అంశాలపై పిల్లలతో చర్చించారు. అనంతరం ఆయుష్మాన్ భారత్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేసి, పిల్లలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. జిల్లాలోని 202 మంది పిల్లలకు ఆరోగ్యశ్రీ, 8 మందికి ఆయుష్మాన్ భారత్ కార్డులు అందించామని కలెక్టర్ తెలిపారు. వసతి లేని అనాథ పిల్లల సంరక్షకులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, వారి సమస్యల పరిష్కారానికి అన్ని విధాలుగా సహాయం అందిస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ప్రతి మూడు నెలలకోసారి పిల్లలతో సమావేశమవుతామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన ప్రతీ ఒక్కరితో మాట్లాడించి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తానని తెలిపారు ఈ సందర్భంగా ఆర్బీఎస్కే కాంపు ద్వారా పిల్లల రక్తపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సలోని, డీడబ్ల్యూఓ మిల్కా, డిసిపిఓ రాజేంద్రప్రసాద్, ఆరోగ్యశ్రీ డిస్ట్రిక్ట్ మేనేజర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కలిసి పని చేద్దాం



## జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య

**శెనార్తి మీడియా, ఆదిలాబాద్:**ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరూ కలిసి పని చేద్దాం అని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య అన్నారు.ఇటీవల తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్ ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని కోరారు.

# గొప్ప పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ

## కాంగ్రెస్ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి



**శెనార్తి మీడియా, ఆదిలాబాద్:** తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు.శుక్రవారం ఆదిలాబాద్ పట్టణంలోని తన క్యాంపు కార్యాలయం ప్రజాసేవాభవన్ భవన్ లో ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అణగారిన అట్టడుగు వర్గాల కోసం పేద బడుగు బలహీనుల కోసం గళమెత్తడమే కాకుండా వారికోసం పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఆమె ఆకాంక్షలకనుగుణంగా ఆమె ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు భూపెల్లి శ్రీధర్,గిమ్మ సంతోష్ రావు,బండారి సతీష్,లోక ప్రవీణ్ రెడ్డి,అల్చెట్టి నాగన్న,బూర్ల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మను ఆరదర్శంగా తీసుకోవాలి

## కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి

**శెనార్తి మీడియా, ఆదిలాబాద్:**

భూమి,భుక్తి,వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మను తెలంగాణ సమాజం ఆదర్శంగా తీసుకోవాలని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఐలమ్మ జయంతి సందర్భంగా ఆదిలాబాద్ లోని ఆమె విగ్రహానికి కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఐలమ్మ ప్రజాస్వామిక పోరాట స్ఫూర్తి ఇమిడి ఉందని ఆయన పేర్కొన్నారు.